

# రాజకీయ కేయాస్

ఒంటరిగా కూర్చుని ఆలోచిస్తున్నాను. ప్రపంచంలో అత్యాకాండ పెరిగిపోతున్నది. ఈ డిటెక్టివ్‌లందరూ ఏంచేస్తున్నట్టు? డిటెక్టివ్‌లో భద్రం వెనకటంత ఉత్సాహంగాలేదు.

"లాభంలేదు గురో డిటెక్టివ్‌లకి గిరాకీ పడిపోయింది'' అంటాడు భద్రం.

అంచేతనే అంతకులు మితిమీరిపోతున్నారు. హాశ్చర్యమేం లేదు ఏపేపరులో విన్నా అత్యల పరంపరే.

"అంతకు లింతగా మీరిపోడాని కేమిటి కారణమంటావు, భద్రం?'' అని ఒకసారి అడిగా.

"కలికాలం గదా, గురూ," అన్నాడు భద్రం.

"మిడతల ద్దండొస్తే పిల్లులకి నోటినిండా పని గదా, అంతకులు సెలరేగితే డిటెక్టివలు విజురుంభించరేం?' అని అడిగా.

'ఆళ్లంతా యిప్పుడు క్రయిము సినీమాల్లో కెళ్లిపోతున్నారుగా? అన్నాడు భద్రం.

'అవేం సినిమాలు భద్రం?' అడిగా.

"అయేనండీ! డాం డాం ఫిచ్చర్లు!' అన్నాడు భద్రం,

"నువ్వాటిల్లో ఎగస్ట్రా యేషా లేస్తున్నావా?'

"మరి జరగాలిగా, గురూ?'

ఆలోచిస్తున్నాను.

'డిటెక్టివల నందర్నీ సినిమాల్లోకి తీసుకునే నిరమాతలు నన్ను అడగనేలేదు. ఎందుకంటావు? భద్రం'

"మీకు సినిమాలంటే పడదుగా మరీ?"

ఇది జరిగి శాన్నాళ్ళయిందిలే, ఇప్పుడెందుకో ఆమాట గుర్తుకొచ్చి, ఆలోచిస్తున్నా.

ఇంతలో భద్రం వచ్చాడు. రెండు జేబుల్లోంచీ గుప్పిళ్ళతో చిల్లర డబ్బులు తీసి చాపమీదపోశాడు

"ఏంటిది, భద్రం?" అనడిగా.

"డబ్బు గురో! బంగాళాదేశపందు!'

'మన కెట్టా వచ్చిందీ?"

'మనకేటి, గురూ? బంగాళాపందు అడగనాడిది పాపం. ఎవడడిగినా యిస్తారు.'

"పందయితే మాత్రం ఇన్నిడబ్బులా?" అన్నాను హాశ్చర్యంగా.

'ఇదేనా? ఇది మన వాటామటుకే. గవర్రై మావ ఇంతకి మూడింతలుంచుకున్నాడు. కుర్రనాయాళ్ల వొంతుట."

ఆలోచిస్తున్నాను.

'చూశావా, భద్రం!"

'ఏంటి, గురో'"

'తిరుపద్దేవుడికన్న కూడా ఈ బంగాళామోతాదు పెద్దదిగా ఉంది కాదూ?"

"అమ్మమ్మా! అలా అంటానికి లేదు ఆదేవుడి దెబ్బ ఇంకెవరికీ రాదు. ఆయనముందు లచ్చలకు లచ్చలు రాల్తాయి. మనవాటాకు వచ్చేది కొంచమే. అంచేత నేవిటంటే నామాలాణ్ణి తగ్గించెయటానికి లేదు. అటు సినిమాల్లో, ఇటు రేడియోల్లో, అటు రాజకీయాల్లో, ఇటు పుస్తకాల్లో తిరపద్దేవుడు ఒకటే మోతా! ఆఁ! అన్నాడు భద్రం.

కొంత నా పొరపాటుకూడా ఉంది. భద్రం జేబులు లావుగాఉంటే అదంతా పందే అనుకున్నా. కాదు. డబ్బులతోబాటు భద్రం రెండు పొట్లాలు కూడా తీశాడు.

'ఏంటవి, భద్రం?"

"పకోడీలు, గురూ! కొత్త వోటలువి! అంటే కొత్త వోటలువి! అంటే కొత్తనూనె అన్నమాట. ఓవారంరోజులపాటు మారుచిగా ఉంటాయి. తర వాత మళ్లీ మామూలే."

ఇద్దరమూ పకోడీలు తిన్నాం.

భద్రం పొట్లాం కాగితాలిప్పి 'ఇద్దరు నక్సలైట్ల కాల్చివేత" అని చదివాడు.

నాకామాట వెనక విన్నట్టు గుర్తుకొచ్చింది.


ఒకనాడేమయిందంటే, అదేదో కండిషండ్ హాల్లో డాండాం పిచ్చరుంది చూద్దామన్నాడు. వెళ్లాం టిక్కట్టులు దొరకలా. అదే కండిషండ్‌హాల్లో ఇంకో సినిమాకూడా ఉంటే దానికిపోయి చూశాం'

సినిమా ఏంబాలేదు. అసలు కథ ఉందిచస్తేగా' కాని అందులో ఒక హత్యాశ్చర్యమైన సంగతి చూపించారు మహానగరంలో పబిలీకు రోడ్డుమీద ఆగిన కారులోంచి ఒక పెద్దమనిషిని బయటికీడ్చి అత్యచేశారు.

నాకు చెడ్డకోపంవచ్చి, 'డిటెక్టివ నాకొడుకు లంతా ఏవైనట్టు? పోలీసోళ్లేం చేస్తున్నారు? అని గట్టిగా అన్నా.

భద్రం నానోటికి చెయ్యి అడ్డంపెట్టి, రహస్యంగా, అళ్లు నక్సలైట్లులే, గురూ! అళ్లు అల్గాటి పనులు పబిలీగ్గానే చేస్తారు,' అన్నాడు.

ఇంటికి వచ్చినాక, 'భద్రం నువు నక్సలైట్ల మాట ఏదో చెప్పావు. వాళ్లనుగురించి సవిస్తారంగా చెప్పు. డిటెక్టివగా నిన్ను అడుగుతున్నా' అన్నా.



"అళ్లు అంతకులు, గురూ, చంపటవే అళ్ల పని! మన మామూలు అంతకుల్లాగా రహస్యంలేదు. క్లూలులేవు. అంతా బట్టబయలే!"

"మన డిటెక్టివ్‌లు అళ్లనెందుకు పట్టరో!"

"రగస్యంలేదు,క్లూలులేవు!డిటెక్టివ చేసేదేంది?'

అదీ నిజమే. కళ్లకగ్గనపడేదానిని భూతద్దం వేసి చూసే పనేఁవుందీ? అడుగుల గుర్తులుంటే మాత్రం ఏంలాభం?

"అయితే మరి ఈ నక్సల్‌లైట్లను చెయ్యటా నికేమీ లేదా? వాళ్ల అత్యాకాండ అట్లా జరిగి పోవ టమేనా? అడిగాను.

'అదంతా రాజకీయాల్లే. గురూ! ఆళ్ళది రాజ కీయ అత్యాకాండ పారిటీ అన్నమాట. మిగతా పారిటీలు చూస్తూ వూరుకోవుగా? ఎద్దుమార్కులు ఎలెక్సెనుకు నిలబడితే గడ్డిమేటి మార్కోడు ఎదురు నిలబడ్డూ? అంతే, అత్యాకాండ పారిటీవాళ్ళను ఇతర పారిటీలవాళ్ళు చంపేస్తారు. దానికీ దానికీ చెల్లు!'అన్నాడు భద్రం.

అయితే, భద్రం? దేశంనిండా అత్యాకాండ పార్టీలే నంటావా యేం? మరందుకే అత్యాకాండ బలిసిపోతున్నది అన్నాను.

భద్రం కొంచెం బుర్ర గోక్కుని- అంతే అనాలి, గురూ! ఒకడేది చేస్తే అందరూ అదే చెయ్యాల. సారా చూడ్రాదూ? ఒకడు వారినీసు తాగి చచ్చాడంటే అదేమైన తొంబైమంది అదే వారినీసు తాగి చస్తారు. ఒకడెవడో గొట్టాం పాంటూ, పూలరయికా తొడగేస్తాడు. అంతా పొలో మని పూలరైకలతో బస్సు లెక్కేస్తారు. ఒకడు బియ్యంధర పెంచుతాడు. వెంటనే అందరూ అన్నింటిధరలూ పెంచేస్తారు. బంగాళాపండు చూడ్రాదా! ఒకడు డబ్బాలో డబ్బులేస్తాడు. ఆడి యెక్కువేటని అందరూ వేసేస్తారు! అందులో మంచీ ఉంది, చెడూ ఉంది గురో!

ఆలోచిస్తున్నాను.

అయితే, భద్రం? ఈ నక్సల్‌లైట్ల అత్యా కాండలోకూడా మంచీ చెడూ ఉందంటావా ఏంటి?

ఏదో ఉండే ఉంటుంది, గురూ! మనకు రాజకీ యాలు తెలవ్వు మరి

మనం రాజకీయాలు తెల్చుకోవాలి, భద్రం, చూస్తూ కూచోటం ఏం బాలేదు, అన్నాను.

శంకరంబాబు నడిగితే రాజకీయాలు చెప్పే స్తాడు- అన్నాడు భద్రం.

*

ఏం, కేయాస్, ఇలా వచ్చావ్? ఏవిటి విశేషం? అని అడిగాడు శంకరంబాబు.

గురుగారికి రాజకీయాలు కావాలంట- అన్నాడు భద్రం.

చూడు కేయాస్! నువు నీ డిటెక్టివ్ మాలోకం లోనే ఉండు. రాజకీయాలలోకి దిగకు. అది సుడి గుండం. మహామహావాళ్లు ఔటై పోతున్నారు. మేటి వస్తాదులు మట్టి కరుస్తున్నారు. నిప్పులుకక్కి- చీలిపోయినవాళ్ళు పూలమాలలుచేత బట్టుకుని తిరిగి వస్తున్నారు. బీటలుపడిన గోడలు వాటంతట అవే కరుచుకుపోతున్నాయి. రాజకీయాలు తెలుసునని ఎవడన్నా అన్నా నువు నమ్మకు. మాటవరసకి కాంగ్రెసును తీసుకో-

నాకు కాంగిరేసు రాజకీయాలు వద్దండీ. ఈ నక్సల్‌లైట్ల రాజకీయాలు కావాలి- అన్నా

ఎలైట్లా? -ఓ, అదా! నీకు వాళ్లతో ఏంపనీ? అనడిగాడు శంకరంబాబు.

వాళ్ళని పట్టెయ్యాలి బాబు వాళ్ళు దారుణ అత్యాకాండ సాగిస్తూంటే నేను ఏం చెయ్యకుండా కూచోవటం ఏం బాగాలేదు- అన్నా

వాళ్ళ సంగతి పోలీసులూ, సిపాయిలూ చూచు కుంటున్నారుగా?

బాబుగారూ! డిటెక్టివ అయినవాడు నేరం జరక్కముందే అంతకులను పట్టుకోవాలి. అందు లోనూ పబిలిగ్గా అత్యాకాండ చేసే నక్సళ్లను ఏ పోలీసైనా కాల్చి పారెయ్యొచ్చు. వీడు నక్సల్ లైటూ అని ముందుగానే తెలుసుకోవటానికి కులూలు ఏమన్నా ఉంటే చెప్పండి, అన్నాను.

అదా నీ గొడవ?- అంటూ శంకరంబాబు కాస్సేపు ఆలోచించి, నక్సలైట్‌లు సాధారణంగా కుర్రవాళ్ళుగా ఉంటారు. వాళు పేదవాళ్ళ పక్షంగా మాట్లాడతారు. డబ్బున్నవాళ్లని సహించరు. విప్లవం రావాలంటారు హత్యలు చేస్తారు. దోపి డీలుకూడా చేస్తారు. అయితే ఆ డబ్బుతో ఇళ్ళు కట్టుకోరు, దాన్ని తమపేర బాంకుల్లోకూడా వేసు కోరు. వీలయితే తుపాకులూ, పిస్తోళ్లూ సంపా దిస్తారు. వాళ్ళని గొరిల్లాలనికూడా అంటారు. మనుషులను చంపటమూ, డబ్బు దొంగిలించ టమూ, తుపాకులు కాజెయ్యటమూ చెయ్యనప్పుడు

వాళ్ల విప్లవం గురించీ, ప్రజాశత్రువులనుగురించీ మాట్లాడుకుంటారు. అనుభవం వచ్చినకొద్దీ వాళ్లను నువు సులభంగా గుర్తించగలుగుతావు- అన్నాడు శంకరంబాబు.

ఎందుకన్నా మంచిదని ఆ బాబుచేత ఈ విషయం మళ్ళీ మళ్ళీ చెప్పించుకున్నాను.

చివరకాయన, చూడు కేయాస్, నక్సలైట్ల జోలికి పోవటం నిప్పుతో చెలగాటం. డేంజర్ అన్నాడు.

దీపెట్టివలకు డేంజరీ లేందెప్పుడు, శంకరం బాబూ? అన్నాను నిర్లక్ష్యంగా

* * * *

బస్సులో సీటులేక సీట్లలో కూర్చున్నవాళ్ళ భుజాలమీద ముద్దీ ఆనించి, నేనూ, భద్రమూ నిలబడ్డాం: అకస్మాత్తుగా నా చెవులు నిక్కబొడుచుకున్నాయి.

గ్రామంలో వాళ్ళందరినీ బయటికి రప్పించి, ముసలాళ్ళనూ, ఆడాళ్ళనూ, పిల్లల్నీ కూడా కాల్చి చంపేసేరట రాక్షసం ముండాకొడుకులు! అంటున్నారెవరో.

నక్సల్‌లైట్లే? అరిచాను.

ఊరుకో, గురూ. వాళ్లు చెప్పుకొనేది వీత్నాంలో అమెరికా సైనికుల మాట, అన్నాడు భద్రం చిన్నగా.

అమెరికాలో నక్సళ్ళుండరా? అన్నాను.

అమెరికాలో నీగ్రోలుంటారు. మన దేశంలో నక్సళ్ళను వేటాడినట్టు అమెరికాలో నీగ్రోలను వేటాడుతారు.

బస్సుదిగగానే మా ముందుగా నడుస్తున్న వాళ్ళిద్దరు మాట్లాడుకుంటున్నారు.

విన్నావుటయ్యా, విప్లవకవుల్ని అరెస్టు చేశారుట!

అట్టాగా? రోగం వదిలింది!

ఎవరి రోగమయ్యా? కవుల్ని ఎరెస్టు చెయ్యటమేమిటయ్యా? పిచ్చికుదిరింది రోకలితలకు చుట్టమన్నట్టూ? మొన్ననేగా ఆర్భాటంగా లెనిన్ శత జయంతి చేశారూ? లెనిన్ విప్లవకవి కూడ కాదే,


ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారపడునవి

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

గర్భ పోషణకు, సుఖ ప్రసవమునకు

గర్భరక్షక

వేవిళ్ళకు, మలబద్ధకమునకు

మాదీఫల రసాయనం

ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి

సౌభాగ్యశొంఠి

70 సంవత్సరములకు పైగా ప్రసిద్ధి నొందిన

ఔషధములు

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్

మదరాసు - 14.

ఏజంట్లు

సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

విజయవాడ

విప్లవకారుడేనే?

ఇంకో దేశంలో విప్లవం చేస్తే మా బాగంటాం గాని, మన దేశంలో విప్లవం రావాలన్న వాళ్ళం దర్నీ బొక్కలో తొయ్యాల్సిందే!

ఇద్దరూ విరగబడి నవ్వారు.

భద్రం, వాళ్ళు నక్సల్లయి ఉంటారా? అని అడిగాను.

కారు, గురూ! అన్నాడు భద్రం తల అడ్డంగా తిప్పి.

*　　*　　*　　*

రాజకీయాలు తెలుసుకోటమంటే మాటలుకాదు. శంకరం బాబుతో మాట్లాడిన దగ్గర్నించీ నాకు ఎక్కడబడితే అక్కడ నక్సల్లు కనిపిస్తున్నారు. కాని వాళ్ల నక్సల్లు కారంటాడు భద్రం.

ఒకసారి మీటింగుకు వెళ్ళాం. ఒక నల్లని మనిషి అందరిలో మాట్లాడుతున్నాడు. ఆయన నక్సల్ అయి ఉంటాడనుకున్నా.

ఇంకా నయం! ఆయన పాత కాంగిరేసు, అన్నాడు భద్రం.

రోజూ పత్రిక అరువు తెచ్చి భద్రంచేత చదివించుకొని వింటున్నా. నేను నక్సళ్ళనుకున్నవాళ్లు ఏ మార్క్సిస్టులో, శోషలిస్టులో అవుతున్నారు. విప్లవం అని ప్రతివాడూ అనటంతో డిటెక్టివ్ అయిన వాడిపని గడ్డవుతున్నది మిగిలిన వాళ్ళంతా విప్లవం అనటంమానేసిఒక్క నక్సలైట్లనేఆమాట అననిస్తే రాజకీయాలు బాగుపడతై. అందరికీ అర్థమవుతై. కాని ఇదేంటి?

ఒక్కటే కొండగుర్తు పెట్టుకో, గురూ! ఇంకే రాజకీయ పారిటీవాళ్లు విప్లవం అన్నా, లేనోళ్ళను వెనకేసుకొచ్చినా, భూమికీ సొరగం రావాలన్నా అవి మనం పట్టించుకోనక్కర్లేదు. అవన్నీ కబుర్లు. ఆటిని నక్సలైట్లు అంటేనే సీరియస్! అప్పుడాళ్లు మనకు దొరికిపోతారు, అన్నాడు భద్రం.

ఈ కొండగుర్తు బాగానే వుంది.

అయితే ఇదికూడా నాకు పనికిరాకుండా పోయింది.

భద్రం పత్రిక తిరిగేస్తూ ఓ హాశ్చర్యకరమైన విషయం చదివాడు. చౌరానగరా, బారానగరా? అక్కడ పోలీసాళ్లు పట్టపగలు ఇళ్ళలో జొరబడి ఓ యాభైమంది కుర్రనాయాళ్లను ఇళ్లలోంచి వీధుల్లోకి లాగి, పబలీగ్గా కాల్చిపారేసి, శవాల్ని అక్కడే వొదిలిపోయారట!

నక్సల్లు పోలీసు వేషాల్లోవచ్చి ఆ పని చేసుంటారా, భద్రం? అన్నాను.

అదేం కాదు, గురూ! ఆల్లు అస్సలు పోలీసులే. బంగాళంలో పోలీసులు కనిపించిన కుర్రాళ్లనందరినీ కనిపించినట్టు కాల్చి పారనూకి, ఆ తరవాత ఆల్లు నక్సళ్ళా కారా అని చూస్తారు. అంతగా అవసరమైతే డాక్టరు చేత పరీక్ష చేయించి, చచ్చినాల్లు నక్సల్లే అని సరిటిఫికట్టు తీసుకుంటారు! అన్నాడు భద్రం.

ఇంక డిటెక్టివ్‌లకు మంచినీల్లు పుట్టేదెట్టా? నాకు మండిపోయింది.

భద్రం ఇది చాలా ఘోరం. మనం రాజకీయాలు నేర్చుకుని ఏం లాభం? డిటెక్టివ్ జాతికింత అన్యాయం ఎన్నడూ చూడలేదు. నా యెరికలో పోలీసాల్లు డిటెక్టివ్‌ల కాల్లు పట్టుకుంటేనే గాని అంతకులను పట్టలేక పోయేవాల్లు. కోర్టులూ, విచారణలూ, సాక్ష్యాలూ, కులూలూ- ఎంతో సరదాగా ఉండేది. ఇప్పుడు పోలీసులు మొనగాళ్ళయి కూర్చున్నారన్నమాట; ఏ కులూలూ, డిటెక్సనూ లేకుండానే నక్సళ్ళను పట్టుకునిరు జూలు సాక్ష్యాలూ, విచారణలూ లేకుండా, కనీసం సస్పెన్షనన్నా లేకుండా నక్సల్‌లైట్లను కాల్చిపారేస్తున్నారు! ఇది సయించరానిది! మనం చూస్తూ ఊరుకుంటే లాభం లేదు, భద్రం! లాభం లేదు! అరిచాను. ★